

గవర్నర్ జిష్ణుదేవ్‌తో కళాశాల యువ వైద్యులు

## యువ డాక్టర్లు ఆదర్శంగా నిలవాలి

● గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**బిట్స్‌పిలానీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** తెలంగాణలోని వైద్య విద్య దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ఆర్మీ డెంటల్ సైన్సెస్ కళాశాల 19వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ యువ డాక్టర్లు పేదలకు ఉచితంగా సేవలను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎండీఎస్ విద్యార్థికి పాట్రన్స్ రోలింగ్ ట్రోఫీ, దక్షిణ్ భారత్ ఏరియాను పిరియాడోంటిక్స్ విభాగం నుంచి డాక్టర్ సురభి భదౌరియాకు ప్రదానం చేశారు. ఉత్తమ ఆల్‌రౌండ్ విద్యార్థిగా డాక్టర్ థెరిస్సా గ్రెగొరీ.. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రోలింగ్ ట్రోఫీని గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువ దంతవైద్యులకు అవార్డులు, డిగ్రీలు గవర్నర్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, జనరల్ ఆఫీసర్ కమాండింగ్, తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా(టాసా) చైర్మన్ డాక్టర్ మమతా కౌశిక్, ఆర్మీదంత వైద్య కళాశాలల అధ్యాపకులు, ఆర్మీ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దార్శనికుడు రాజీవ్ గాంధీ



విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీధర్‌బాబు, వీహెచ్ తదితరులు

**ఉప్పల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** కంప్యూటర్ ఆవశ్యకతను దశాబ్దాల క్రితమే గుర్తించిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ భారతదేశ దార్శనికుడని రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉప్పల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ త్వరలోనే అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మించబోయే మరో అత్యాధునిక స్టేడియానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఉప్పల్ స్టేడియానికి రాజీవ్‌గాంధీ పేరు పెట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఏఐసీసీ కో-ఆర్డినేటర్ అంబర్‌పేట్ శ్రీనివాస్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ పాల్గొన్నారు.

● ప్రొటోకాల్ వివాదం... స్పీకర్‌కు ఫిర్యాదు

తన నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న కార్యక్రమానికి తనను ఆహ్వానించక పోవడాన్ని నిరసిస్తూ స్థానిక ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. హెచ్‌సీఏ రూపొందించిన ఆహ్వాన పత్రికలో తన పేరు లేకపోవడాన్ని ఆయన ఆక్షేపించారు. కాగా, నిర్వాహకులు హడావిడిగా శిలా ఫలకంపై ఎమ్మెల్యే పేరును చేర్చి ఆవిష్కరణకు సిద్ధం చేయడంతో గొడవ సద్దుమణిగింది.

## అంతరంగాలు.. అనంతరంగాలు పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మీనారాయణ

**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** ప్రముఖ కవయిత్రి, జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి రచించిన 'అంతరంగాలు.. అనంతరంగాలు' పుస్తకాన్ని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జేడీ ఫౌండేషన్ చైర్మన్ వీవీ లక్ష్మీనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. బంజారాహిల్స్‌లోని జేడీ ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన అనుభవాలు భావితరాలకు అందించేందుకు పుస్తక రచన దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు మార్కులతో కూడిన విద్య కంటే విలువలతో కూడిన విద్యను నేర్పించాలని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సామాజిక విశ్లేషకురాలు అనంతలక్ష్మి, ఎంఎల్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, జేడీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీషిన్ రాకేష్‌కు జాతీయ అర్థమెటిక్ చాంపియన్‌షిప్



**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** హైదరాబాద్ నగర విద్యార్థి గ్రీషిన్ రాకేష్ అరుదైన ఘనత సాధించాడు. జాతీయస్థాయిలో నిర్వహించిన అర్థమెటిక్ చాంపియన్‌షిప్‌ను ఆయన సాధించారు. ప్రపంచంలో వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా ఘనత వహించిన నీలకంఠ భాను ఆధ్వర్యంలో ఇటీవల జాతీయ అర్థమెటిక్ చాంపియన్‌షిప్‌ను నిర్వహించారు. ఇందులో దేశంలోని 750 నగరాల నుంచి 6వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. కాగా, ఫైనల్ రౌండులో ఇచ్చిన సమయంలోగా 150కి పైగా ప్రశ్నలకు సమాధానాలిచ్చిన రాకేష్ చాంపియన్‌గా నిలిచాడు. కాగా, 2020 మెంటల్ కాలిక్యులేషన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ నీలకంఠ భాను మాట్లాడుతూ.. ఈ చాంపియన్‌షిప్ సాయంతో మేం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్ల గలిగామని అన్నారు.

## త్వరలో నిమ్స్‌లో 'నాట్' పరీక్ష

**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** నిమ్స్ బ్లడ్‌బ్యాంక్ సెంటర్‌లో నాట్ (న్యూక్లిక్ యాసిడ్స్ అంప్లిఫికేషన్ టెక్నాలజీ) ఆధునిక పరీక్ష విధానాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప నగరి తెలిపారు. బ్లడ్‌బ్యాంక్ సెంటర్ ఆధ్వర్యంలో 'నాట్ ద్వారా మెరుగైన స్క్రీనింగ్, సురక్షిత రక్తాన్ని అందించడం' అంశంపై శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్లడ్‌సెంటర్ విభాగం అధిపతి డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ దాతల నుంచి సేకరించిన రక్తాన్ని నాట్ విధానంలో పరీక్షించి 10నుంచి 15 రోజుల్లోనే ఫలితాలను రాబట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్, ప్రొఫెసర్ శాంతి, వైద్యులు, బ్లడ్‌బ్యాంక్ సెంటర్, నర్సింగ్ సిబ్బంది, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలిచ్చి జీవితాల్లో వెలుగులు నింపండి

● తొలగించిన ఆర్టీసీ కార్మికుల విన్నపం



ఆర్టీసీలో తొలగించిన ఉద్యోగులు, కార్మికులు

**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** గత ప్రభుత్వ హయాంలో చేసిన చిన్నచిన్న పొరపాట్లు, తప్పులకు ఉద్యోగాల నుంచి తొలగించారని, మన్నించి తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకుని మా జీవితాల్లో వెలుగులు నింపాలని టీజీఎస్ఆర్టీసీలో తొలగించబడిన ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వానే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చిన్న తప్పుల కారణంగా సుమారు 491 మందిని ఆర్టీసీ నుంచి తొలగించారని, తమ విజ్ఞప్తి మేరకు త్రిసభ్య కమిటీని ప్రభుత్వం నియమించిందని తెలిపారు. అన్ని వివరాలు పరిశీలించి 135మందిని విధుల్లోకి తీసుకున్నారని, మిగతా వారిని కూడా ఉద్యోగాల్లోకి తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన సంజయ్, డి.రాంబాబు, రాంచందర్‌యాదవ్, ఆంజనేయులు, శ్రీనివాసరావు, వాసుతోపాటు తొలగించబడిన ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తొలిరోజు పది పరీక్షలు ప్రశాంతం

### గంట ముందే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు



కేపీహెచ్‌బీలోని టెంపుల్ బస్టాప్ సమీపంలోని పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు

**కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ/ హైదర్‌నగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి):** పదోతరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు తల్లిదండ్రులు ఆల్ ద బెస్ట్ అంటూ పరీక్షా కేంద్రాలోకి పంపించారు. శుక్రవారం కూకట్‌పల్లి పరిధిలోని 38, బాలానగర్‌లోని 11 పరీక్షాకేంద్రాలలో విద్యార్థులు తొలిరోజు పరీక్షకు హాజరయ్యారు. ఆటోలు, ద్విచక్రవాహనాలు, కార్లలో తమ పిల్లలను తీసుకుని కేంద్రాలకు చేరుకున్నారు. హాల్‌టికెట్ నంబర్లు చూసుకుని పరీక్షా కేంద్రంలోకి వెళ్లేవరకు తమ పిల్లలతోనే గడిపారు. విద్యార్థుల్లో మనోధైర్యం నింపారు. కొన్ని సెంటర్ల వద్ద ఏమైనా ఇబ్బందులున్నా సమాచారం అందించాలని డీఈవో, ఎంఈవో నంబర్లను పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటుచేశారు. ప్రతీ పరీక్షాకేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. కేంద్రం లోపలికి ఎలక్ట్రానిక్ వస్తువులను, వాచ్‌లను అనుమతించలేదు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, హైదర్‌నగర్, శంషీగూడ, ఎల్లమ్మబండ, వివేకానందనగర్ ప్రాంతాల్లోని ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ వద్ద విద్యార్థుల రాకతో సందడి వాతావరణం నెలకొంది. కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

### ఆల్ ది బెస్ట్ చెప్పిన ట్రాఫిక్ పోలీసులు

**బాలానగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి):** బాలానగర్ మండల పరిధిలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గౌతమీనగర్ సెయింట్ జోసెఫ్ స్కూల్, సదాశివ స్కూల్, ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేట్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్, బోయినపల్లి రెయిన్‌బో హైస్కూలు, ఎంకేఆర్ మోడల్ హైస్కూలు, గవర్నమెంట్ హైస్కూల్ సనత్‌నగర్ (ఓల్డు)లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలి వస్తుండడంతో రోడ్లపై ట్రాఫిక్ సమస్య తలెత్తింది. స్పందించిన బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు చేపట్టారు.



శంషీగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధికారులు



కూకట్‌పల్లి పరీక్షా కేంద్రంలో హాల్ టికెట్ నంబర్ చూసుకుంటున్న విద్యార్థులు




విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతున్న బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు



ఓల్డుబోయినపల్లిలోని ఓ పరీక్షా కేంద్రంలో నంబర్ వెతుక్కుంటున్న విద్యార్థులు



హస్మత్‌పేట జెడ్పీ స్కూల్ సెంటర్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు

## ప్రజలకిచ్చిన ప్రతీ వాగ్దానాన్ని నిలబెట్టుకుంటున్నాం

● కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బండి రమేష్

**అల్లాపూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, ఎన్నికల ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూచీగా ఉంటారని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించడంతో పాటు ఎస్సీ వర్గీకరణ చేపట్టిన సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్ ప్రధాన కూడలిలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ మాట్లాడుతూ.. మహిళలు, యువజన వికాసం కోసం తెలంగాణ ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటోందని, వాటిని ఉపయోగించుకుని రాష్ట్ర అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బి.-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ అధ్యక్షుడు మోయిజుద్దీన్, విఠల్ రెడ్డి, నరసింహ, ప్రకాష్ ముదిరాజ్, జమీర్, నజీర్, నయిం, శివ, రమణ, పల్లపు వేణు, మస్తాన్, భారతి, రేష్మ పాల్గొన్నారు.

## ఉజ్బెకిస్తాన్‌లో ఫార్మసీ విద్యాభివృద్ధికి సహకారం

● జేఎన్‌టీయూతో బుకారా యూనివర్సిటీ ఎంఓయూ!



జేఎన్‌టీయూ పరిపాలనా భవనం

**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** ఉజ్బెకిస్తాన్‌లోని బుకారా యూనివర్సిటీ జేఎన్‌టీయూతో అవగాహన ఒప్పందం కుదుర్చుకునేందుకు సన్నద్ధమైంది. ఈ మేరకు ఉజ్బెకిస్తాన్ నుంచి వచ్చిన ప్రతినిధుల బృందం శుక్రవారం వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డిని కలిసి చర్చలు జరిపారు. ఫార్మసీ విద్యకు సంబంధించి జేఎన్‌టీయూ నుంచి తమకు తోడ్పాటును అందించాలని ఉజ్బెకిస్తాన్ ప్రతినిధులు అభ్యర్థించారు. ముఖ్యంగా బుకారా యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఫ్యాకల్టీకి మెరుగైన శిక్షణ ఇవ్వడం, జేఎన్‌టీయూ నుంచి విజిటింగ్ ఫ్యాకల్టీని ఉజ్బెకిస్తాన్‌కు పంపడం, వీలైనంత మంది ఉజ్బెకిస్తాన్ విద్యార్థులకు జేఎన్‌టీయూ అనుబంధ, అఫిలియేటెడ్ కళాశాలల్లో బీఫార్మసీ ప్రవేశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరు యూనివర్సిటీల ఉన్నతాధికారులు ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిసింది. అనంతరం వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి సూచన మేరకు సుల్తాన్‌పూర్‌లోని జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీని బుకారో యూనివర్సిటీ ఉన్నతాధికారులు సందర్శించారు. కళాశాలలోని ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రపంచానికే ఫార్మా హబ్‌గా ప్రసిద్ధిగాంచిన హైదరాబాద్ నుంచి ఉజ్బెకిస్తాన్‌లో ఫార్మసీ విద్యాభివృద్ధికి బలమైన శిక్షణ, సహకారం లభిస్తాయని వారు ఆకాంక్షించారు. అదే విధంగా ఉజ్బెకిస్తాన్‌లో ఫార్మసీ విద్యాభివృద్ధికి సహకారాన్ని అందించడం, అక్కడి విద్యార్థులకు ఇక్కడి కళాశాలల్లో ప్రవేశాలు కల్పించడం ద్వారా వర్సిటీకి మరిన్ని ఆర్థిక వనరులు సమకూర్చుకోవచ్చని జేఎన్‌టీయూ ప్రతినిధులు భావిస్తున్నారు. ఉజ్బెకిస్తాన్ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో జేఎన్‌టీయూ వీసీతో పాటు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ సునీతారెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక మినహాయింపులు బేఖాతరు

● లబోదిబోమంటున్న దివ్యాంగ విద్యార్థులు




జేఎన్‌టీయూ

**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ తదితర ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి జేఎన్‌టీయూ ప్రత్యేకమైన మినహాయింపులు ఇచ్చింది. వీటిని తప్పనిసరిగా అమలు చేయాలని జేఎన్‌టీయూ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలకు రిజిస్ట్రార్ గతంలోనే ఉత్తర్వులు జారీచేశారు. అయితే.. కొన్ని ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు జేఎన్‌టీయూ జారీ చేసిన ఉత్తర్వులను ఖాతరు చేయడం లేదని దివ్యాంగ విద్యార్థులు లబోదిబోమంటున్నారు. తమవద్ద సెమిస్టర్ పరీక్షల ఫీజుల కోసమని రూ.2వేల నుంచి 3వేల దాకా వసూలు చేస్తున్నారంటూ వర్సిటీ ఉన్నతాధికారులకు మొరపెట్టుకుంటున్నారు. ఉల్లంఘనలకు పాల్పడుతున్న పలు అటానమస్, అఫిలియేటెడ్ కళాశాలలపై ఫిర్యాదు చేసినా, సంబంధిత విభాగం ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కిషన్ కుమార్ రెడ్డి దృష్టి సారించాలని, దివ్యాంగ విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.



హనుమంతరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న యూనియన్ నాయకులు

## అడిషనల్ డీసీపీకి అభినందనలు

● మర్యాద పూర్వకంగా కలిసిన కార్మిక నాయకులు

**బాలానగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి):** అడిషనల్ డీసీపీ హనుమంతారావును బాలానగర్ హెచ్ఏఎల్ కార్మిక నాయకులు శుక్రవారం ఏసీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. హనుమంతరావు ఏసీపీ నుంచి అడిషనల్ డీసీపీగా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, హెచ్ఏఎల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, హెచ్ఎడబ్ల్యూ వైస్ ప్రెసిడెంట్ కూతాడి కృష్ణ, జాయింట్ సెక్రటరీలు వెంకటపతి, నాగార్జున, వెంకటేష్, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వై. భాస్కర్‌రావు, ఏ. మనోహర్ పాల్గొన్నారు.

## పూడికతీత పనుల పరిశీలన

**బాలానగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి):** బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్‌నగర్ నుంచి చేపట్టిన మురుగు నీటి నాలా పూడిక తీత పనులను కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. నాలాలో చెత్త పేరుకుపోవడంతో దుర్గంధం వస్తుందని, దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు.



నాలా పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

## అగ్రస్థానంలో బస్టర్స్ గోల్ఫ్ టీమ్

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** టీ9 చాలెంజ్ గోల్ఫ్ టోర్నమెంట్‌లో రెండు రౌండ్లు ముగిసేసరికి బంకర్ బస్టర్స్ జట్టు పూల్-ఏలో అగ్రస్థానానికి చేరుకుంది. శుక్రవారం గచ్చిబౌలిలోని బౌల్డర్‌హిల్స్ గోల్ఫ్ క్లబ్‌లో జరిగిన ఈ పోటీల్లో బస్టర్స్ గోల్ఫర్లు కె.రాజు, ప్రతీం కుమార్ రాణించారు. వీరిద్దరు సింగిల్స్ మ్యాచ్‌ల్లో చెరో పాయింట్ సాధించారు.

## రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

**కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** కేపీహెచ్‌బీ నాలుగో రోడ్డులోని కేకే రెడ్డి హాస్పిటల్‌లో ఈనెల 23న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్న వారికి ఉచితంగా ఫైబ్రో స్కాన్ తీస్తామని పేర్కొన్నారు. ఆస్తమా, ఈఎన్‌టీ, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత డాక్టర్ కన్సల్టేషన్‌తో పాటు ఈసీజీ, పీఎఫ్‌టీ, ఆర్‌బీఎస్, యూరిక్ ఆసిడ్, ఫైబ్రో స్కాన్ ఫ్రీగా ఉంటుంది. ఈ అవకాశాన్ని కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి



సీసీఈ కెమెరాల పనితీరును వివరిస్తున్న సీఐ నర్సింహరాజు

**బాలానగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి):** సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీ సంక్షేమ సంఘాలన్నీ ముందుకు రావాలని బాలానగర్ సీఐ టి. నర్సింహరాజు అన్నారు. సీసీఈ కెమెరాల ఏర్పాటుతో ఉన్న ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి కోమటి బస్తీలో బస్తీ సంక్షేమ సంఘం నాయకులతో సమావేశమై పలు విషయాలను వారికి వివరించారు. సీఐ మాట్లాడుతూ, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను నియంత్రించడమే కాకుండా దొంగతనాలకు పాల్పడ్డవారిని సులువుగా గుర్తించి పట్టుకోవచ్చని అన్నారు. ఈ కెమెరాల ద్వారా అసాంఘీక శక్తుల ఆట కట్టించవచ్చునని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంనారాయణ, పోలీసు సిబ్బంది, బస్తీ నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు

● ఖాజీపల్లి, గడ్డపోతారం పరిశ్రమలకు టీజీపీసీబీ హెచ్చరిక

**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** కాలుష్య నిబంధనలను ఉల్లంఘించిన పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పష్టం చేశారు. బాచుపల్లి, మల్లంపేట ప్రాంతంలో పరిశ్రమల నుంచి దుర్వాసన వస్తున్నట్లుగా స్థానికుల నుంచి ఫిర్యాదులు ఇచ్చారు. దీంతో శుక్రవారం ఖాజీపల్లి, గడ్డపోతారంలో ఉన్న పరిశ్రమ యజమానులతో కలిసి అధికారులు సమావేశం నిర్వహించారు. రామచంద్రాపురం పీసీబీ రీజనల్ కార్యాలయంలో జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ నాగేశ్వరరావు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ ఆర్ఎస్ పాఠక్ తదితరులు పాల్గొన్నారు. అన్ని పరిశ్రమలు వాసన నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అస్థిరమైన సేంద్రియ సమ్మేళనాల స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

## వడదెబ్బతో వృద్ధుడి మృతి

**జీడిమెట్ల, మార్చి21(ఆంధ్రజ్యోతి):** గుర్తు తెలియని ఓ వృద్ధుడు వడదెబ్బతో మృతిచెందాడు. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాజులరామారం ప్రాంతంలోని ఉషాముళ్లపూడి ఉషోదయకాలనీ ఆగ్రా స్వీట్స్ సమీపంలో వృద్ధుడు (55) ఈనెల 20న వడదెబ్బ తగిలి మృతి చెందాడు. జగద్గిరిగుట్ట పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతని ఆచూకీ తెలిసిన వారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సీనియర్ సిటిజన్లకు చేయూత ఇవ్వాలి

**బాలానగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి):** సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం మరింత చేయూత అందించాలని బాలానగర్ సీనియర్ నేతలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం బాలానగర్ రాజూ కాలనీ కమ్యూనిటీ హాలులో అప్సా, హెల్పేజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 15 మంది సీనియర్ సిటిజన్లకు వాకర్లు, వీల్ చెయిర్లు, వాకింగ్ స్టిక్స్ అందజేశారు. ఈ సందర్భంగా అప్స అక్జోనోబుల్ మేనేజర్ బస్వరాజ్, హెల్పేజ్ ఇండియా మేనేజర్ శ్యాం మాట్లాడుతూ తమకు ఉన్న దాంట్లో చేతనైన సాయం చేయడంలో ఎంతో తృప్తి ఉందన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వయో వృద్ధురాలి చేతులమీదగా కేకును కట్ చేయించాయి. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.18, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.16, గోబి పువ్వు రూ.18, దొండకాయ రూ.40, చిక్కుడు కాయ రూ.55, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.15, క్యాంప్సికం రూ.33, ఆలుగడ్డ రూ.21, కీర రూ.15, దోసకాయ రూ.23, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, కంద రూ.65, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.24, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.45, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.6-8, పచ్చిబఠాణి రూ.50, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.160, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.140, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.100, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



గవర్నర్ జిష్ణుదేవ్‌తో కళాశాల యువ వైద్యులు

## యువ డాక్టర్లు ఆదర్శంగా నిలవాలి

● గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**బిట్స్‌పిలానీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** తెలంగాణలోని వైద్య విద్య దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ఆర్మీ డెంటల్ సైన్సెస్ కళాశాల 19వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ యువ డాక్టర్లు పేదలకు ఉచితంగా సేవలను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎండీఎస్ విద్యార్థికి పాట్రన్స్ రోలింగ్ ట్రోఫీ, దక్షిణ్ భారత్ ఏరియాను పిరియాడోంటిక్స్ విభాగం నుంచి డాక్టర్ సురభి భదౌరియాకు ప్రదానం చేశారు. ఉత్తమ ఆల్‌రౌండ్ విద్యార్థిగా డాక్టర్ థెరిస్సా గ్రెగొరీ.. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రోలింగ్ ట్రోఫీని గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువ దంతవైద్యులకు అవార్డులు, డిగ్రీలు గవర్నర్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, జనరల్ ఆఫీసర్ కమాండింగ్, తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా(టాసా) చైర్మన్ డాక్టర్ మమతా కౌశిక్, ఆర్మీదంత వైద్య కళాశాలల ఆధ్యాపకులు, ఆర్మీ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దార్శనికుడు రాజీవ్ గాంధీ



విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీధర్‌బాబు, వీహెచ్ తదితరులు

**ఉప్పల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** కంప్యూటర్ ఆవశ్యకతను దశాబ్దాల క్రితమే గుర్తించిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ భారతదేశ దార్శనికుడని రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉప్పల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ త్వరలోనే అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మించబోయే మరో అత్యాధునిక స్టేడియానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఉప్పల్ స్టేడియానికి రాజీవ్‌గాంధీ పేరు పెట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఏఐసీసీ కో-ఆర్డినేటర్ అంబర్‌పేట్ శ్రీనివాస్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ పాల్గొన్నారు.

● **ప్రొటోకాల్ వివాదం.. స్పీకర్‌కు ఫిర్యాదు**

తన నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న కార్యక్రమానికి తనను ఆహ్వానించక పోవడాన్ని నిరసిస్తూ స్థానిక ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. హెచ్‌సీఏ రూపొందించిన ఆహ్వాన పత్రికలో తన పేరు లేకపోవడాన్ని అయన ఆక్షేపించారు. కాగా, నిర్వాహకులు హడావిడిగా శిలా ఫలకంపై ఎమ్మెల్యే పేరును చేర్చి ఆవిష్కరణకు సిద్ధం చేయడంతో గొడవ సద్దుమణిగింది.

## అంతరంగాలు.. అనంతరంగాలు పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మీనారాయణ

**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** ప్రముఖ కవయిత్రి, జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి రచించిన 'అంతరంగాలు.. అనంతరంగాలు' పుస్తకాన్ని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జేడీ ఫౌండేషన్ చైర్మన్ వీవీ లక్ష్మీనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. బంజారాహిల్స్‌లోని జేడీ ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన అనుభవాలు భావితరాలకు అందించేందుకు పుస్తక రచన దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు మార్కులతో కూడిన విద్య కంటే విలువలతో కూడిన విద్యను నేర్పించాలని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సామాజిక విశ్లేషకురాలు అనంతలక్ష్మి, ఎంఎల్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, జేడీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీషిన్ రాకేష్‌కు జాతీయ అర్థమెటిక్ చాంపియన్‌షిప్



**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** హైదరాబాద్ నగర విద్యార్థి గ్రీషిన్ రాకేష్ అరుదైన ఘనత సాధించాడు. జాతీయస్థాయిలో నిర్వహించిన అర్థమెటిక్ చాంపియన్‌షిప్‌ను ఆయన సాధించారు. ప్రపంచంలో వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా ఘనత వహించిన నీలకంఠ భాను ఆధ్వర్యంలో ఇటీవల జాతీయ అర్థమెటిక్ చాంపియన్‌షిప్‌ను నిర్వహించారు. ఇందులో దేశంలోని 750 నగరాల నుంచి 6వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. కాగా, ఫైనల్ రౌండులో ఇచ్చిన సమయంలోగా 150కి పైగా ప్రశ్నలకు సమాధానాలిచ్చిన రాకేష్ చాంపియన్‌గా నిలిచాడు. కాగా, 2020 మెంటల్ కాలిక్యులేషన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ నీలకంఠ భాను మాట్లాడుతూ.. ఈ చాంపియన్‌షిప్ సాయంతో మేం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్ల గలిగామని అన్నారు.

## త్వరలో నిమ్స్‌లో 'నాట్' పరీక్ష

**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** నిమ్స్ బ్లడ్‌బ్యాంక్ సెంటర్‌లో నాట్ (న్యూక్లియిక్ యాసిడ్స్ అంప్లిఫికేషన్ టెక్నాలజీ) ఆధునిక పరీక్ష విధానాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప నగరి తెలిపారు. బ్లడ్‌బ్యాంక్ సెంటర్ ఆధ్వర్యంలో 'నాట్ ద్వారా మెరుగైన స్క్రీనింగ్, సురక్షిత రక్తాన్ని అందించడం' అంశంపై శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్లడ్‌సెంటర్ విభాగం అధిపతి డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ దాతల నుంచి సేకరించిన రక్తాన్ని నాట్ విధానంలో పరీక్షించి 10నుంచి 15 రోజుల్లోనే ఫలితాలను రాబట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్, ప్రొఫెసర్ శాంతి, వైద్యులు, బ్లడ్‌బ్యాంక్ సెంటర్, నర్సింగ్ సిబ్బంది, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలిచ్చి జీవితాల్లో వెలుగులు నింపండి

● తొలగించిన ఆర్టీసీ కార్మికుల విన్నపం



ఆర్టీసీలో తొలగించిన ఉద్యోగులు, కార్మికులు

**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** గత ప్రభుత్వ హయాంలో చేసిన చిన్నచిన్న పొరపాట్లు, తప్పులకు ఉద్యోగాల నుంచి తొలగించారని, మన్నించి తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకుని మా జీవితాల్లో వెలుగులు నింపాలని టీజీఎస్‌ఆర్టీసీలో తొలగించబడిన ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వానే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చిన్న తప్పుల కారణంగా సుమారు 491 మందిని ఆర్టీసీ నుంచి తొలగించారని, తమ విజ్ఞప్తి మేరకు త్రిసభ్య కమిటీని ప్రభుత్వం నియమించిందని తెలిపారు. అన్ని వివరాలు పరిశీలించి 135మందిని విధుల్లోకి తీసుకున్నారని, మిగతా వారిని కూడా ఉద్యోగాల్లోకి తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన సంజయ్, డి.రాంబాబు, రాంచందర్‌యాదవ్, ఆంజనేయులు, శ్రీనివాసరావు, వాసుతోపాటు తొలగించబడిన ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శవంతంగా నిలుపుతాం

●శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం ●ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



గచ్చిబౌలి డివిజన్‌లో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**రాయదుర్గం, మార్చి21(ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ రూ.3,58,50,000 కోట్లతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు, అభివృద్ధి పనులకు కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లగండ్ల ఎస్సీబస్తీ, కృష్ణకాలనీ, టీఎన్‌జీవో కాలనీ,నానక్‌రోడ్, రాయదుర్గం, ఎస్సీ బస్తీ, రాయదుర్గం, టెలికాంనగర్, స్ట్రాంవాటర్ డ్రైయిన్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

**గచ్చిబౌలి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నామని, రాష్ట్ర ప్రణాళికా సంఘం చైర్మన్ , ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్లల్లో రూ.8 కోట్ల, 8 లక్షల 50 వేలతో ఏర్పాటుచేయనున్న వివిధప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా తారానగర్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం దేశంలోనే ముందు వరసలో ఉంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధిని కోరుకుంటానన్నారు. నగరంలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సీసీ రోడ్లను గడువులోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. తారానగర్, నెహ్రూనగర్, గోపీనగర్, మసీదు బండ, సిద్దిఖ్‌నగర్, అంజయ్యనగర్, కావూరి హిల్స్ ప్రాంతాల్లో కార్పొరేటర్లు రాగంనాగేందర్ యాదవ్, షేక్ హైమద్ పటేల్‌తో కలిసి గాంధీ అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఇంజనీర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దారి దోపిడీకి పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్

**బంగారం రింగ్, స్కూటీ, 10 సెల్‌ఫోన్లు స్వాధీనం**



పోలీసుల అదుపులో నిందితులు

**మియాపూర్, మార్చి21(ఆంధ్రజ్యోతి):** రాత్రి సమయంలో బైక్‌పై ఒంటరిగా వెళ్తున్న వ్యక్తులను ఆపి దాడిచేసి కిడ్నాప్‌లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నగదు, 10సెల్‌ఫోన్లు, బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ పోలీసుల వివరాల ప్రకారం.. మెదక్‌జిల్లాకు చెందిన ఆగమయ్య(19) కూకట్‌పల్లిలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. జగద్గిరిగుట్టకు చెందిన స్నేహితుడు బాసోడి అభిషేక్(25)తో కలిసి కొన్ని నెలల నుండి రాత్రి సమయంలో బైక్ పై ఒంటరిగా వెళ్తున్న వారిని ఆపి వారిపై దాడి చేసి ఫోన్లు, డబ్బులు దొంగిలించుకుని వెళ్తుండేవారు. ఈ క్రమంలో ఎండి జావిద్ బీహార్ నుండి ఏడాది క్రితం నగరానికి వచ్చి జోమాటాలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 7న రాత్రి 7గంటలకు డెలివరీ నిమిత్తం ఇంటి నుండి హోండా షైన్ బైక్‌పై బయలుదేరాడు. మరుసటి రోజు తెల్లవారుజామున 3గంటలకు మియాపూర్ గోకుల్‌ప్లాట్స్‌లో ఫుడ్‌తీసుకుని బయలుదేరగా ఆగమయ్య, అభిషేక్‌లు ఎదురుగా వచ్చి జావీద్‌ను ఆపి గంజాయి డెలివరీ చేస్తున్నావా అని బెదిరించి హెల్మెట్‌తో జావీద్‌ను ఇద్దరూ తలపైకొట్టి దాడి చేశారు. ఒకరు అతని వాహనం తీసుకొని కొంతదూరం వెళ్లి అతని దగ్గర నుంచి రూ.5వేలు, రెండు సెల్ ఫోన్లు లాక్కున్నారు. ఈవిషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి ఫోన్‌పే పాస్వర్డ్ తెలుసుకుని బైక్‌తాళం తీసుకుని కొండాపూర్‌లో వదిలేసి వెళ్లిపోయారు. దీంతో జావీద్ భయంతో ఇంట్లోచెప్పకుండా సొంతూరు బీహార్ వెళ్లిపోయాడు. దీంతో సోదరుడు కనిపించడం లేదని అన్న తల్హ మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వారం రోజుల తర్వాత జావీద్ ఫోన్ చేసి సోదరుడికి జరిగిన విషయం చెప్పడంతో మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి ఆగమయ్య, అభిషేక్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. ఒంటరిగా ఉన్న వ్యక్తులపై దాడిచేసి వారి వద్ద ఉన్న డబ్బు మొబైల్స్ తీసుకుని వదిలేస్తున్నట్లు తెలిపారు. వారి వద్ద బంగారం రింగ్, స్కూటీ, 10సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజలకు అవసరమయ్యే పరిశోధనలు జరగాలి

**హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ వీసీ ప్రొ.జగదీశ్వర్ రావు**




జాతీయ సెమినార్‌లో మాట్లాడుతున్న హైదరాబాద్ ప్రొ.బి.జగదీశ్వర్ రావు

**హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యను అభ్యసించడం, నాణ్యమైన విద్య పొందడం చాలా కష్టమైనదిగా ఉందని, అదే పరిస్థితి భారతదేశంలో కూడా ఉందని, పేదలకు తక్కువ ఖర్చుతో ఉన్నత విద్య, అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించినప్పుడే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ బాగున్నట్లని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.బి.జగదీశ్వర్ రావు అన్నారు. జూబ్లీహిల్స్‌లోని డా.బి.ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విద్యాలయం సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "హద్దులు లేని సైన్స్. భవిష్యత్తు కోసం బహుళ విభాగ దృష్టి" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ పరిశోధన సహకారాన్ని సులభతరం చేయడం ద్వారా, వివిధ శాస్త్రీయ రంగాల్లో విద్యార్థులు, నిపుణుల మధ్య విద్య, శిక్షణను విస్తరించడం ద్వారా బహుళ ప్రయోజనం పొందవచ్చని అభిప్రాయపడ్డారు. పరిశోధనలు, సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని అప్పుడే సైన్స్‌కి బహుళ ప్రజాదారణ దక్కుతుందని పేర్కొన్నారు. ప్రొ.బీజే రావు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో బహుళ విభాగాల్లో నైపుణ్యం కల్గిన వ్యక్తులకు అధిక డిమాండ్ ఉంటుందని, వివిధ రంగాల్లో విమర్శనాత్మకంగా ఆలోచించే సామర్థ్యం, సమస్యలను పరిష్కరించడం కీలకమన్నారు. అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, దేశంలోనే సైన్స్ విభాగంలో కోర్సులను అందించిన మొట్టమొదటి విశ్వవిద్యాలయం అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అనీ, సైన్స్ కోర్సులకు దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు ఉందన్నారు. రాబోయే రోజుల్లో డిగ్రీ స్థాయిలో మరిన్ని సైన్స్ కోర్సులను, బయో-కెమిస్ట్రీ, లైఫ్ సైన్సెస్, ఇతర సైన్స్ కోర్సులను ప్రారంభిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్, సదస్సు డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి, వర్సిటీ రిజిస్ట్రార్ విజయ క్రిష్టారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడాలి



ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జలమండలి జీఎం బ్రిజేష్

**చందానగర్, మార్చి 21(ఆంధ్రజ్యోతి):** ప్రకృతి ప్రసాదించిన నీటిని ప్రతి ఒక్కరు పొదుపుగా వాడుకోవాలని దుర్గంచెరువు డివిజన్ జలమండలి జీఎం.ఎం. బ్రిజేష్ అన్నారు. ప్రపంచ జల దినోత్సవంను పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జలదినోత్సవ అవగాహనపై ముద్రించిన గోడ పత్రికను హఫీజ్‌పేట్ జలమండలి కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం బ్రిజేష్ మాట్లాడుతూ.. ప్రకృతి ప్రసాదించిన నీటిని పొదుపుగా వాడుకోవడంతోపాటు భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి మార్చి 22ను ప్రపంచ జలదినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ సంవత్సరం కూడా హిమనదుల సంరక్షణ అనే నినాదంతో జల సంరక్షణ ముందుకు వెళుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ మాట్లాడుతూ నీటి సంరక్షణ కోసం ప్రతి ఏడాది అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కోసం గోడ పత్రికను ఆవిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జనార్దన్, శ్రీనివాస్‌యాదవ్‌తోపాటు పలువురు ఉన్నారు.



శేరిలింగంపల్లి ఏ-బ్లాక్ మహిళా కమిటీ

## ఏ-బ్లాక్ మహిళా కమిటీ నియామకం

**హైదర్‌నగర్, మార్చి21(ఆంధ్రజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షురాలు చంద్రికప్రసాద్ ఏ-బ్లాక్ మహిళా కమిటీని ప్రకటించారు. ఏ-బ్లాక్ అధ్యక్షురాలిగా ఉయ్యూరు శ్రీదేవి, ఉపాధ్యక్షురాలిగా సులోచన, జనరల్ సెక్రటరీగా యోగేశ్వరీదేవి, కృష్ణవేణి, జాయింట్ సెక్రటరీగా శారద, అనితాబాయిని నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆల్విన్‌కాలనీ మహిళా భవన్‌లో నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ అరుణ, రమాదేవి, ఉపాధ్యక్షురాలు తస్నీర్‌బేగం, సెక్రటరీ కృష్ణకుమారి, వల్లి పాల్గొన్నారు.

## మతిమరుపుపై నేడు సదస్సు

**హైదర్‌నగర్,మార్చి21(ఆంధ్రజ్యోతి):** సీనియర్ సిటిజన్స్‌లో వచ్చే మతిమరుపు (డిమెన్షియా) వివిధ మానసిక ఆరోగ్య సమస్యలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్స్ కూకట్‌పల్లి చాప్టర్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి తెలిపారు. యోగి వేమన ఫౌండేషన్, హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో వివేకానందనగర్‌లోని వడ్డేపల్లి కమలమ్మ సీనియర్ సిటిజన్స్ భవనంలో సాయంత్రం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖ సైకియాట్రిస్టులు కోటరాగ సుమేధ, పేర్ల విజయ కుమార్, ఎంఈవి ప్రసాదరెడ్డి పాల్గొంటున్నట్లు తెలిపారు.

## విద్యుత్ సమస్య పరిష్కరించాలి

**హైదర్‌నగర్,మార్చి21(ఆంధ్రజ్యోతి):** హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్ ఫేజ్-3 కాలనీలో నిత్యం కరెంట్ ట్రిప్ అవుతుందని స్థానికులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లడంతో దీనికి స్పందించిన ఆయన శుక్రవారం ఎలక్ట్రికల్ ఏఈతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీలో సమస్యను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఏఈకి సూచించారు.



శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హాల్ టికెట్ నంబర్ వెతుక్కుంటున్న విద్యార్థినులు

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు ప్రారంభం

**గచ్చిబౌలి, ఖేల్‌కాలనీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లిలో శుక్రవారం జరిగిన పదవ తరగతి పరీక్షలు చాలా ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలో మొత్తం 6,098 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అందుకోసం 28 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మొదటి రోజు 6,098 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 6,078 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు తెలిపారు. 20 మంది పరీక్షలకు గైర్హాజరు అయ్యారని మండల విద్యాధికారి వెంకటయ్య తెలిపారు. మొత్తం 28 పరీక్షా కేంద్రాలల్లో ఎక్కడ కూడా ఎలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా చాలా ప్రశాంతంగా పరీక్షలు జరిగాయన్నారు. పరీక్షలకు అరగంట ముందుగానే విద్యార్థులను గదుల్లోకి అనుమతివ్వడం జరిగిందని తెలిపారు. శేరిలింగంపల్లి, తారానగర్, చందానగర్, మదీనాగూడ, మియాపూర్ ప్రాంతాల్లోని కేంద్రాలలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోగల పలు పాఠశాలల్లో పరీక్షలు ప్రశాంతగా ప్రారంభమయ్యాయి.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**మియాపూర్, మార్చి21 (ఆంధ్రజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మియాపూర్ మయూరినగర్‌లో ఎర్రవెల్లి నరేందర్(38)భార్య మమత, కూతురితో కలిసి నివాసం ఉంటున్నాడు. నాలుగు నెలల క్రితం బాచుపల్లిలో రేణుకిచెన్ హోటల్‌ను ప్రారంభించాడు. హోటల్ సరిగ్గా నడవకపోవడంతో అప్పులు చేశాడు, దీంతో తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. ఈ క్రమంలో పది రోజుల క్రితం భార్య కూతురితో కలిసి బాచుపల్లిలో ఉంటున్న వారి అమ్మఇంటికి వెళ్లింది. పదిరోజులుగా నరేందర్ ఒక్కడే ఉంటున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి నరేందర్ భార్యకు ఫోన్ చేసి అప్పులగురించి బాధపడ్డాడు. దీంతో నరేందర్ భార్య తన మామ సిద్దయ్యకు తెలపగా, ఆయన తెల్లవారు జామున 4.30కు వచ్చి చూడగా హోటల్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే మియాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానాస్పద స్థితిలో కార్పెంటర్ మృతి



జిందాల్ మృతదేహం

**రాయదుర్గం,మార్చి21(ఆంధ్రజ్యోతి):** అనుమానాస్పద స్థితిలో ఓ కార్పెంటర్ పనిచేస్తున్న ప్రదేశంలో కుప్పకూలి మృతిచెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్సై నాగేశ్వర్‌రెడ్డి వివరాల ప్రకారం... యూపీకి చెందిన జిందాల్(50) భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి ఆరు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి కొండాపూర్ మజీద్‌బండలో నివాసం ఉంటూ కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం కొండాపూర్ మసీద్‌బండలో నిర్మాణంలో ఉన్న భవనంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి కిందపడ్డాడు. తోటి కార్మికులు జిందాల్‌ను సమీపంలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్ తెలిపారు. గచ్చిబౌలి పోలీసులకు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




మహిళలకు కుట్టుమిషన్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు

## మహిళలకు కట్టుమిషన్ల పంపిణీ

**హైదర్‌నగర్, మార్చి21(ఆంధ్రజ్యోతి):** ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జయశంకర్ కాలనీలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో జెటిఎక్స్ సంస్థ సహకారంతో డివిజన్‌లోని మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి వారి నైపుణ్యాలకి అనుగుణంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సంస్థ ప్రతినిధులతో కలిసి కుట్టుమిషన్లు, నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ మాడివిజన్‌లో ఎన్నో సహాయ కార్యక్రమాలు చేశారని అన్నారు. కరోనా సమయంలో కూడా ఎంతోమందికి సహాయం చేసుకుని ఆదుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మల్లేష్, పోశెట్టిగౌడ్, యాదగిరి, కుమార్, షేక్ బీబీ, యునైటెడ్ హైదరాబాద్ సభ్యులు కె.రాములు, అక్షిత, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం సిబ్బంది ఆస్పత్రిలో ఉండరా?

**గచ్చిబౌలి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) :** శేరిలింగంపల్లి మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆదివారం ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా తమకు తామే సెలవులు ప్రకటించుకుంటున్నారని మండల సీపీఐ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు జిల్లా అధికారులకు వారు ఫిర్యాదుచేశారు. కొంత మంది సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆస్పత్రి సమయపాలన పాటించడంలేదని వారు వినతి పత్రంలో వివరించారు. ఆదివారం కూడా సిబ్బంది విధుల్లో ఉండాలని, ప్రజలకు ఆరోజు కూడా సేవలందించాలని కచ్చితమైన నిబంధనలు ఉన్నాయని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఐ రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, మండల నాయకులు దశరత్ ఉన్నారు.



బస్టర్స్ జట్టు గోల్ఫర్లు

## అగ్రస్థానంలో బస్టర్స్ గోల్ఫ్ టీమ్

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** టీ9 చాలెంజ్ గోల్ఫ్ టోర్నమెంట్‌లో రెండు రౌండ్లు ముగిసేసరికి బంకర్ బస్టర్స్ జట్టు పూల్-ఏలో అగ్రస్థానానికి చేరుకుంది. శుక్రవారం గచ్చిబౌలిలోని బౌల్డర్‌హిల్స్ గోల్ఫ్ క్లబ్‌లో జరిగిన ఈ పోటీల్లో బస్టర్స్ గోల్ఫర్లు కె.రాజు, ప్రతీం కుమార్ రాణించారు. వీరిద్దరు సింగిల్స్ మ్యాచ్‌ల్లో చెరో పాయింట్ సాధించారు. మొత్తంగా బస్టర్స్ జట్టు 3.5-1.5 స్కోరుతో ఐరా లయన్స్‌పై గెలుపొందింది. ఓవరాల్‌గా 5.5 పాయింట్లతో బస్టర్స్ టాప్‌లో నిలిచింది. పూల్-బీలో క్రైన్ డైరీ, పూల్-సిలో క్రూసేడర్స్ పూల్-డిలో శ్రీనిధి డెక్కన్ వారియర్స్ జట్లు టాప్‌లో నిలిచాయి.


గవర్నర్ జిష్ణుదేవ్‌తో కళాశాల యువ వైద్యులు

## యువ డాక్టర్లు ఆదర్శంగా నిలవాలి

● గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

బిట్స్‌పిలానీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని వైద్య విద్య దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ఆర్మీ డెంటల్ సైన్సెస్ కళాశాల 19వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ యువ డాక్టర్లు పేదలకు ఉచితంగా సేవలను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎండీఎస్ విద్యార్థికి పాట్రన్స్ రోలింగ్ ట్రోఫీ, దక్షిణ్ భారత్ ఏరియాను పిరియాడోంటిక్స్ విభాగం నుంచి డాక్టర్ సురభి భదౌరియాకు ప్రదానం చేశారు. ఉత్తమ ఆల్‌రౌండ్ విద్యార్థిగా డాక్టర్ థెరిస్సా గ్రెగొరీ.. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రోలింగ్ ట్రోఫీని గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువ దంతవైద్యులకు అవార్డులు, డిగ్రీలు గవర్నర్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, జనరల్ ఆఫీసర్ కమాండింగ్, తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా(టాసా) చైర్మన్ డాక్టర్ మమతా కౌశిక్, ఆర్మీదంత వైద్య కళాశాలల అధ్యాపకులు, ఆర్మీ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దార్శనికుడు రాజీవ్ గాంధీ


విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీధర్‌బాబు, వీహెచ్ తదితరులు

ఉప్పల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కంప్యూటర్ ఆవశ్యకతను దశాబ్దాల క్రితమే గుర్తించిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ భారతదేశ దార్శనికుడని రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉప్పల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ త్వరలోనే అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మించబోయే మరో అత్యాధునిక స్టేడియానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఉప్పల్ స్టేడియానికి రాజీవ్‌గాంధీ పేరు పెట్టడం మనందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఏఐసీసీ కో-ఆర్డినేటర్ అంబర్‌పేట్ శ్రీనివాస్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ పాల్గొన్నారు.

● ప్రొటోకాల్ వివాదం... స్పీకర్‌కు ఫిర్యాదు

తన నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న కార్యక్రమానికి తనను ఆహ్వానించక పోవడాన్ని నిరసిస్తూ స్థానిక ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. హెచ్‌సీఏ రూపొందించిన ఆహ్వాన పత్రికలో తన పేరు లేకపోవడాన్ని ఆయన ఆక్షేపించారు. కాగా, నిర్వాహకులు హడావిడిగా శిలా ఫలకంపై ఎమ్మెల్యే పేరును చేర్చి ఆవిష్కరణకు సిద్ధం చేయడంతో గొడవ సద్దుమణిగింది.

## అంతరంగాలు.. అనంతరంగాలు పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మీనారాయణ

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవయిత్రి, జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి రచించిన 'అంతరంగాలు.. అనంతరంగాలు' పుస్తకాన్ని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జేడీ ఫౌండేషన్ చైర్మన్ వీవీ లక్ష్మీనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. బంజారాహిల్స్‌లోని జేడీ ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన అనుభవాలు భావి తరాలకు అందించేందుకు పుస్తక రచన దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు మార్కులతో కూడిన విద్య కంటే విలువలతో కూడిన విద్యను నేర్పించాలని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సామాజిక విశ్లేషకురాలు అనంతలక్ష్మి, ఎంఎల్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, జేడీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీషిన్ రాకేష్‌కు జాతీయ అర్థమెటిక్ చాంపియన్‌షిప్



హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర విద్యార్థి గ్రీషిన్ రాకేష్ అరుదైన ఘనత సాధించాడు. జాతీయస్థాయిలో నిర్వహించిన అర్థమెటిక్ చాంపియన్‌షిప్‌ను ఆయన సాధించారు. ప్రపంచంలో వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా ఘనత వహించిన నీలకంఠ భాను ఆధ్వర్యంలో ఇటీవల జాతీయ అర్థమెటిక్ చాంపియన్‌షిప్‌ను నిర్వహించారు. ఇందులో దేశంలోని 750 నగరాల నుంచి 6వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. కాగా, ఫైనల్ రౌండులో ఇచ్చిన సమయంలోగా 150కి పైగా ప్రశ్నలకు సమాధానాలిచ్చిన రాకేష్ చాంపియన్‌గా నిలిచాడు. కాగా, 2020 మెంటల్ కాలిక్యులేషన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ నీలకంఠ భాను మాట్లాడుతూ.. ఈ చాంపియన్‌షిప్ సాయంతో మేం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్ల గలిగామని అన్నారు.

## త్వరలో నిమ్స్‌లో 'నాట్' పరీక్ష

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ బ్లడ్‌బ్యాంక్ సెంటర్‌లో నాట్ (న్యూక్లిక్ యాసిడ్స్ అంప్లిఫికేషన్ టెక్నాలజీ) ఆధునిక పరీక్ష విధానాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప నగరి తెలిపారు. బ్లడ్‌బ్యాంక్ సెంటర్ ఆధ్వర్యంలో 'నాట్ ద్వారా మెరుగైన స్క్రీనింగ్, సురక్షిత రక్తాన్ని అందించడం' అంశంపై శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్లడ్‌సెంటర్ విభాగం అధిపతి డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ దాతల నుంచి సేకరించిన రక్తాన్ని నాట్ విధానంలో పరీక్షించి 10నుంచి 15 రోజుల్లోనే ఫలితాలను రాబట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్, ప్రొఫెసర్ శాంతి, వైద్యులు, బ్లడ్‌బ్యాంక్ సెంటర్, నర్సింగ్ సిబ్బంది, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలిచ్చి జీవితాల్లో వెలుగులు నింపండి

● తొలగించిన ఆర్టీసీ కార్మికుల విన్నపం


ఆర్టీసీలో తొలగించిన ఉద్యోగులు, కార్మికులు

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో చేసిన చిన్నచిన్న పొరపాట్లు, తప్పులకు ఉద్యోగాల నుంచి తొలగించారని, మన్నించి తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకుని మా జీవితాల్లో వెలుగులు నింపాలని టీజీఎస్ఆర్టీసీలో తొలగించబడిన ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వానే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చిన్న తప్పుల కారణంగా సుమారు 491 మందిని ఆర్టీసీ నుంచి తొలగించారని, తమ విజ్ఞప్తి మేరకు త్రిసభ్య కమిటీని ప్రభుత్వం నియమించిందని తెలిపారు. అన్ని వివరాలు పరిశీలించి 135మందిని విధుల్లోకి తీసుకున్నారని, మిగతా వారిని కూడా ఉద్యోగాల్లోకి తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన సంజయ్, డి.రాంబాబు, రాంచందర్‌యాదవ్, ఆంజనేయులు, శ్రీనివాసరావు, వాసుతోపాటు తొలగించబడిన ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించని వారిపై కొరడా

● డ్రెయిన్‌ల పారుదల నిలిపివేత
● స్పందించిన ఓ యజమాని
● ఆన్‌లైన్‌లో రూ.3 లక్షల చెల్లింపు

నిజాంపేట్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను చెల్లించాల్సిన నివాసాలపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. డ్రెయిన్ పారకుండా పైపులైన్‌లను నిలిపేస్తున్నారు. నిజాంపేట కార్పొరేషన్‌లో పన్ను కట్టని 80కి పైగా నివాసాలను అధికారులు గుర్తించారు. నోటీసులు పంపినా బిల్‌కలెక్టర్లు వెళ్లి అడిగినా నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో కమిషనర్, రెవెన్యూ అధికారులు సమావేశమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నాలుగు రోజులుగా పన్ను చెల్లించని ఇళ్లకు తగిన చర్యలు చేపడుతున్నారు. శుక్రవారం పారిశుధ్య సిబ్బంది.. కొన్ని ఇళ్లకు డ్రైనేజీ లైన్‌లను బ్లాక్ చేశారు. ఓ నిర్వాహకుడు తాను కట్టాల్సిన పన్ను రూ. 3 లక్షలు ఆన్‌లైన్ ద్వారా చెల్లించారు. మిగతా వారు కూడా పేరుకుపోయిన బకాయి వెంటనే పన్నులు చెల్లించాలని రెవెన్యూ అధికారి రమేష్ తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే మున్సిపల్ యాక్ట్ ప్రకారం ఆస్తులు జప్తు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.


ఓ ఇంటి ఎదుట డ్రెయిన్ బ్లాక్ చేస్తున్న సిబ్బంది

## ● పెద్దమ్మ తల్లి జాతరకు వేళాయె


కొలువుదీరిన పెద్దమ్మ తల్లి

గాజులరామారం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం దేవేందర్‌నగర్ చింతల చెరువు, లాల్‌సాబ్ గూడ రోడ్డులో ఈనెల 23 నుంచి శ్రీకోటగుట్ట పెద్దమ్మతల్లి జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అంజయ్యగౌడ్ తెలిపారు. ఈ యేడు కూడా బ్రహ్మాండగా జరుపుతామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

# హెచ్‌ఎంటీ ఖాళీ స్థలాలు కబ్జా

● పది ఎకరాల భూమిలో 1200 గజాలు ఆక్రమించి చేపడుతున్న నిర్మాణం
● బోర్డులున్నా.. బరితెగించిన అక్రమార్కులు
● అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం


హెచ్‌ఎంటీ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణం

కుత్బుల్లాపూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : హిందుస్థాన్ మెషిన్ టూల్స్(హెచ్‌ఎంటీ) ఖాళీ స్థలాలు అన్యాక్రాంతమవుతోంది. తాజాగా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని వెంకటేశ్వర నగర్, కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం మధ్యలో ఉన్న సుమారు 10 ఎకరాల భూమి ఉంటుంది. ముద్దాపురం కాలనీ, వెంకటేశ్వరనగర్ సమీపంలోని ఖాళీ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తులు కొన్ని రోజులుగా మట్టిని పోసి చదును చేస్తున్నారు. శుక్రవారం కొందరు 1200 గజాల స్థలాన్ని చదును చేశారు. అప్పటికే ఒక గది నిర్మాణ పనులు సైతం చేపట్టారు. ఇదంతా హెచ్‌ఎంటీ స్థలమని, దాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నా గానీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

### అప్పుడు..

కొన్ని దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం వెయ్యి ఎకరాలకు పైగా ప్రభుత్వ స్థలం కేటాయించగా హెచ్‌ఎంటీ పరిశ్రమ ఏర్పాటైంది. ఇది కుత్బుల్లాపూర్, నందానగర్, సూరారం, గాజులరామారం తదితర రెవెన్యూల పరిధిలో ఈ స్థలముంది. కాలక్రమేణా పరిశ్రమ మూతపడడంతో ఖాళీ స్థలంపై అక్రమార్కుల కన్ను పడుతుంది. ఇప్పటికే వెయ్యి ఎకరాలకు పైగా ఉన్న ఈ స్థలంలో వంద ఎకరాల వరకు కబ్జాకు గురైందని పరిశ్రమకు చెందిన కార్మికులు చర్చించుకుంటున్నారు.


వెంకటేశ్వరనగర్‌లో చదును చేసిన స్థలం ఇదే

### లెక్క చేయని దుస్థితి..

హెచ్‌ఎంటీ పరిశ్రమకు చెందిన స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని భావించి సదరు పరిశ్రమ ఉద్యోగులు బోర్డులు పెట్టించారు. ఎవరిదైతే తమకు ఎందుకు? అని భావించడంతో పాటు స్థానికంగా ఉండే రాజకీయ నాయకుల అండదండలతో వీటిని ఆక్రమిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా రెవెన్యూ అధికారులు మిన్నకుండిపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఎస్టేట్ మేనేజర్ కనుసన్నల్లోనే...



మన కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని హెచ్‌ఎంటీ స్థలంలో జరుగుతున్న కబ్జాలకు ఎస్టేట్ మేనేజర్ ప్రధాన కారణం. కబ్జాదారుల నుంచి అందిన కాడికి తండుకుంటున్నాడు. ఎవరైనా అడిగితే ప్రధాన కార్యాలయం నుంచి అనుమతులు తెచ్చుకుని కట్టుకుంటున్నారని చెబుతున్నాడు. టెండర్లు వేస్తే ప్రకటనలు పత్రికల్లో రావాలి కదా కానీ అవేమీ పట్టనట్లు కొందరు నాయకుల ప్రోత్సాహంతో ఈ వ్యాపారాన్ని సాగిస్తున్నాడు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం నుంచి కుత్బుల్లాపూర్ గ్రామం వైపునకు వెళ్లే రోడ్డుకు ఎడమ వైపు షెడ్లు వేయించడం ఓ నిదర్శనం. రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు అద్దెలు సైతం తీసుకుంటున్నట్లు సమాచారం. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి హెచ్‌ఎంటీ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతున్నా.

- నల్ల జయశంకర్ గౌడ్, బీజేపీ నాయకులు

## 26న తై బజార్ వేలం

నిజాంపేట్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ ప్రగతినగర్, నిజాంపేట్, బాచుపల్లి ప్రాంతాల్లో రోజువారీ, వారాంతపు మార్కెట్లు(తైబజార్) 2025-26 ఆర్థిక సంవత్సరానికి వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సాబేర్ అలీ తెలిపారు. 27 మార్చి 2025న ఉదయం 11.30 గంటలకు వేలం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సర్కారు పాట రూ.19.50 లక్షలుగా నిర్ణయించామని వెల్లడించారు. వేలంలో పాల్గొనదల్చిన వారు 50 శాతం డబ్బులు, చెల్లుబాటయ్యే చెక్కులను ఏడు రోజుల్లో నగరపాలక సంస్థకు జమ చేసి అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. ప్రతీనెల 5 లోపు ముందుగా సూచించిన నెలవారీ వాయిదా చెల్లించాలని చెప్పారు. ఆసక్తిగల వారు మున్సిపల్ కార్యాలయంలో రూ.3 వేల నగదు చెల్లించి లేదా కమిషనర్ నిజాంపేట్ నగరపాలక సంస్థ హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించాలన్నారు. పూర్తి దరఖాస్తుతో పాటు డిపాజిట్ రూ.3 లక్షల డీడీతో 26 మార్చి 2025న సాయంత్రం 5 గంటల్లోపు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.


కుత్బుల్లాపూర్ సర్కిల్ సిటిజన్ సర్వీస్ సెంటర్ మెట్లపై తెగిపడిన జాతీయ జెండా తోరణాలు

## నిర్లక్ష్యం వద్దు.. గౌరవమే హద్దు

కుత్బుల్లాపూర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : కట్టిన జాతీయ జెండా తోరణాలు తెగి కింద పడ్డాయి. వాటిని ఎవరూ పట్టించుకోక పోవడంపై విమర్శలు వస్తున్నాయి. విషయానికొస్తే.. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా తోరణాలను జనవరి 26న ఏర్పాటు చేశారు. ఈ తర్వాత భద్ర పరచాల్సి ఉండగా సిబ్బంది నిర్లక్ష్యంగా అలాగే వదిలివేశారు. ఇటీవల గాలులు వీస్తుండడంతో తోరణాలు తెగిపోయి కింద పడిపోయాయి. సిటిజన్ సర్వీస్ సెంటర్ మెట్లపై పడడంతో వచ్చిపోయే వారంతా వాటిని కాళ్లతో తొక్కే అవకాశముంది. ముందస్తుగానే తగిన చర్యలు తీసుకోవాలని దేశాభిమానులు కోరుతున్నారు. నేలపై పడి ఉండటం చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


కళాకారులతో మాట్లాడుతున్న నిత్యానందరావు

## ఆకట్టుకున్న నాటక ప్రదర్శన

నిజాంపేట్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం హైదరాబాద్ రంగస్థల కళా శాఖ విద్యార్థులు శుక్రవారం హేదం ఆధునిక వీధి నాటకాన్ని ప్రదర్శించారు. తెలుగు విశ్వవిద్యాలయం బాచుపల్లి పరిపాలనా భవన ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలిదండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హన్మంతరావు, శాఖాధిపతి బీహెచ్ పద్మప్రియ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. హేదం నాటక రచన ఎస్ఎం భాష, దర్శకత్వం డా.ఆచార్య కోట్ల హన్మంతరావు, సంగీత సహకారం గంగాధర్, దర్శకత్వ పర్యవేక్షణ అనిల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రాజు ఉన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు వెలిదండ నిత్యానందరావు మాట్లాడుతూ నాటికను ప్రశంసిస్తూ ఇందులో కళాకారులు బాగా చేశారని, ఈ నాటిక ప్రధాన ఇతివృత్తం నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసలై ఎలా తమ జీవితాలను పతనం చేసుకుంటున్నారో చక్కగా తెలియజేసిందని ప్రశంసించారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

దుండిగల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) :బౌరంపేట ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్‌రాజు తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసిన వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ కాలనీలోని సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కారిస్తానని హన్మంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి అమృతయ్య, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.



ఛిద్రమైన సీసీ రోడ్డు



నూతనంగా నిర్మించిన రోడ్డు

● సీసీ రోడ్డు నిర్మాణం | ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ 55వ నంబర్ సీసీ రోడ్డు పాడైపోయింది. దీనిపై శిథిల రోడ్డుతో ఇబ్బందులు పేరిట 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని ప్రచురించింది. దీనిపై అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్‌నగర్‌లోని రోడ్ నంబర్ 55కు చెందిన ప్రజలు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. కుత్బుల్లాపూర్, (ఆంధ్రజ్యోతి)

## వడదెబ్బతో వృద్ధుడి మృతి


మృతిచెందిన వృద్ధుడు

జీడిమెట్ల, మార్చి21(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని ఓ వృద్ధుడు వడదెబ్బతో మృతిచెందాడు. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాజులరామారం ప్రాంతంలోని ఉషాముళ్లపూడి ఉషోదయకాలనీ ఆగ్రా స్వీట్స్ సమీపంలో వృద్ధుడు (55) ఈనెల 20న వడదెబ్బ తగిలి మృతి చెందాడు. జగద్గిరిగుట్ట పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతని ఆచూకీ తెలిసిన వారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హెచ్‌ఎంటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

జీడిమెట్ల,మార్చి21(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల హెచ్‌ఎంటీ కార్మికుల సమస్యలను కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని యూనియన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం హెచ్‌ఎంటీ కంపెనీ మేనేజ్‌మెంట్‌తో నూతన కమిటీ పరిచయ కార్యక్రమం జరిగింది. హాజరైన ఆయనను కార్మికులు ఘనంగా సత్కరించారు. అనంతరం కంపెనీని పరిశీలించారు. ఈ కంపెనీ జనరల్ మేనేజర్ రాజబాబు, జీజీఎం షాహీన్, హెచ్‌ఆర్ కార్తీక్, యూనియన్ నాయకులతో కలిసి కూన చర్చించారు. ఈసందర్భంగా పలు సమస్యల పరిష్కారానికి యాజమాన్యం సానుకూలంగా ఉందని శ్రీశైలంగౌడ్ పేర్కొన్నారు. రిటైర్మెంట్ కార్మికుల బకాయిలపై కూడా చర్చించామన్నారు.

## అత్యాచారానికి పాల్పడిన ముగ్గురికి రిమాండ్

జీడిమెట్ల,మార్చి21(ఆంధ్రజ్యోతి): ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురిని జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆ ఇద్దరు మహిళలు కలిసి ఈనెల 19న అర్ధరాత్రి 12 గంటల సమయంలో తాము నివాసముంటున్న ఎల్లమ్మబండ ప్రాంతంలోని దత్తాత్రేయనగర్‌కు నడుచుకుంటూ వెళ్తుండగా అందులో ఒక మహిళను బండిపై ఎక్కించుకుని వెళ్లి ప్రగతినగర్ చెరువు సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.


పరీక్ష హాల్ లోపలికి వెళ్తున్న విద్యార్థులు


జీడిమెట్ల.. పరీక్ష కేంద్రంలో విద్యార్థుల సందడి


జగద్గిరిగుట్ట ప్రభుత్వ పాఠశాలలో క్యూలో విద్యార్థినులు


హాల్ టికెట్‌ను పరిశీలిస్తున్న ఇన్విజిలేటర్

## టెన్త్ పరీక్షలు ప్రారంభం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 46 మంది గైర్హాజరు

పేట్ బషీరాబాద్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు ప్రశాంతంగా ముగిసింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్-గండిమైసమ్మ, బాచుపల్లి, కుత్బుల్లాపూర్ మండలాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 12,672 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 46 మంది గైర్హాజరయ్యారు. అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు తల్లిదండ్రులతో కలిసి వారు చేరుకున్నారు. బోర్డుపై రాసిన హాల్‌టిక్కెట్ల ఆధారంగా కేటాయించిన గదుల నంబర్లు చూసుకున్నారు. అనంతరం ఇన్విజిలేటర్లు విద్యార్థులను తనిఖీ చేసి లోపలికి పంపారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. తాగునీరు, మెడికల్ కిట్లను ఆరోగ్య శాఖ అధికారులు అందుబాటులో పెట్టారు.